సాక్షి చెన్నై | శుక్రవారం | సెప్టెంబర్ | 27 | 2019

# ప్రతిభ చాటిన సెయింట్ జోసఫ్స్ విద్యార్థులు



బహుమతులు అందుకుంటున్న విద్యార్థులు

కొరుక్కుపేట: స్టాంఫోర్డ్ ఇంటర్నేషనల్ విశ్వ విద్యాలయం- థాయ్‌ల్యాండ్‌లో ఇటీవల 'ఐ ట్రిపుల్ ఈ ఏసిస్ట్-12' (యూత్ ఎండేవర్స్ ఫర్ సోషల్ ఇన్నోవేషన్ యూసింగ్ సస్టెయినబుల్ టెక్నాలజీ)పేరిట అంతర్జాతీయ స్థాయి ట్యాలెంట్ షోను నిర్వహించారు. ఇందులో వాస్తవ ప్రపంచంలో సమస్యలను పరిష్కరించుకోవటం కోసం అంతర్జాతీయ స్థాయి ప్రతిభా పదర్శన నిర్వహించారు. విద్యార్థులు, యంగ్ ప్రొఫెషనల్స్ వారి ఆలోచనలు ప్రదర్శించటానికి జరిగిన ఈ పోటీలకు 20దేశాల నుంచి 450 కళాశాల విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ఇన్నోవేటివ్ చాలెంజ్, మేకర్ ఫెయిర్ ట్రాక్, విర్చువల్ ట్రాక్, ఉయ్ పవర్ ట్రాక్, జూనియర్ ఐన్‌స్టీన్ ట్రాక్ అంటూ పోటీలు జరిగాయి. ఇందులో మేకర్ ఫెయిర్ ట్రాక్ ఈవెంట్‌లో ఇంబ్యాలెన్స్ రెగ్యూలేటర్ అనే ప్రాజెక్టును ప్రదర్శించి సెయింట్ జోసఫ్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ చివరి సంవత్సరం విద్యార్థులు శ్రీనివాసన్ జే, శ్రీవత్సన్, సుదర్శన్ ఎస్‌జే, విఘ్నేష్ భూపతి.ఎంలు చాంపియన్లుగా నిలిచారు. ఈ సందర్భంగా చెన్నై చేరుకున్న ఈ విద్యార్థుల బృందానికి కళాశాల యాజమాన్యం , ప్రిన్సిపల్, అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

1|0|019